నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
మంగళవారం | 07 మే 2024 | పేజీలు 8

## స్పెషల్ పోలీస్ అబ్జర్వర్ దీపక్ మిశ్రా ను కలిసిన జిల్లా కలెక్టర్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు 2024 నేపథ్యంలో రాష్ట్ర స్పెషల్ పోలీస్ అబ్జర్వర్ దీపక్ మిశ్రాని సోమవారం హోటల్ ప్రభా నందు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించిన జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఎస్. షన్మోహన్ స్పెషల్ అబ్జర్వర్‌ను జిల్లా కలెక్టర్‌తో పాటు సాధారణ పరిశీలకులు కైలాష్ వాంగడే, వ్యయ పరిశీలకులు శంకర్ ప్రసాద్ శర్మ కూడా కలవడం జరిగింది.

## జీడీ నెల్లూరు పీఠం... టీడీపీకి అందని ద్రాక్షే..!



- హ్యాట్రిక్ వైపు వైసీపీ అడుగులు
- అభ్యర్థి అందుబాటులో లేరన్న ప్రచారం
- వ్యాపార ధోరణితో వ్యవహరిస్తున్నారన్న సమాచారం
- టీడీపీ ఓట్లు వైసీపీకి మళ్లే అవకాశం
- ఆరు మండలాల్లో వర్గ పోరును పరిష్కరించలేని స్థితిలో థామస్
- వీటన్నిటిని పరిష్కరించలేకపోతే చంద్రబాబు ఆశలు గల్లంతే
- ప్రచారంలో దూసుకుపోతున్న వైసీపీ అభ్యర్థి

**అమరావతి, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేయాలి అన్న తపనతో టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఏరి కోరి చెన్నైలో స్థిరపడ్డ డాక్టర్ థామస్‌కు టీడీపీ బాధ్యతలను అప్పగించారు. థామస్ వ్యవహార శైలి స్థిరత్వం లేకపోవడంతో కార్యకర్తలు కు మింగుడుపడడం లేదన్న ప్రచారం జోరందుకుంది. పార్టీని నమ్ముకున్న నిజమైన కార్యకర్తలను థామస్ విస్మరించాడన్న అపవాదును నిజం చేస్తున్నాడన్న భావన ప్రతి ఒక్కరిలో మేధులాడుతోంది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జీడీ నెల్లూరులో జండా ఎగరవేస్తుందన్న కార్యకర్తల ఆశలు ఆవిరయ్యే పరిస్థితులు ఉన్నట్లు పలు సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి.. జీడీ నెల్లూరులోని ఆరు మండలాల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో జరుగుతున్న కుమ్ములాటలను ఎప్పటికప్పుడు గమనిస్తున్న వైసిపి తెలుగుదేశం కార్యకర్తలను, నాయకులను తమ వైపు తిప్పుకోవడంలో డిప్యూటీ సీఎం నారాయణ స్వామి చక్రం తిప్పుతున్నట్లు తెలుస్తోంది. దీంతో జీడి నెల్లూరులో వైసీపీకి హ్యాట్రిక్ విజయం తథ్యం అన్నట్లు పలువురు భావిస్తున్నారు.డాక్టర్ థామస్ గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని కార్వేటి నగరం మండలం నకు చెందినవారు. సుమారు 20 సంవత్సరాల క్రితం థామస్ వైద్య వ్యాపార ధోరణిలో చెన్నైలో స్థిరపడిపోయారు. వైద్య రంగ వ్యాపారంలో స్థితిమంతుడు కావడం, రాజకీయాల్లో రాణించాలన్న ఉద్దేశం మనసుకు తట్టింది. దీంతో టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడునుకలిసి తనకు టీడీపీ టికెట్ ఇప్పించాలని మొరపెట్టుకున్నట్లు సమాచారం. అన్ని కోణాల్లో ఆలోచించిన నారా చంద్రబాబు నాయుడు గంగాధర నెల్లూరుకు సరైన అభ్యర్థి అని భావించి గంగాధర నెల్లూరుకు సుమారు 9 నెలల క్రితం సమన్వయ కర్తగాపంపడం జరిగింది. అప్పటి వరకు జీడీ నెల్లూరు సమన్వయకర్తగా చిట్టి బాబు వ్యవహరిస్తుండేవారు. థామస్ గంగాధర నెల్లూరు బాధ్యతలు తీసుకున్నప్పటికీ ఆరు మండలాల్లోని తెలుగుదేశం పార్టీకి అహర్నిశలు కష్టపడి పనిచేసిన నాయకులను విస్మరించారన్న ఆరోపణలు ఉన్నాయి. సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడడంతో

మిగతా 3లో

నగరిలో హామీలు మరిచిన రోజమ్మకు

## ఈ సారి గెలుపు గోవిందే..!



- సీఎం జగన్ నగరికి హామీలు సున్న...
- నిలిచిపోయిన గాలేరు నగరి ప్రాజెక్టు పనులు
- పుత్తూరులో 100 పడకల ప్రభుత్వాసుపత్రి నిర్మాణం
- గాజుల మన్యం చక్కెర ఫ్యాక్టరీ పున ప్రారంభం
- పారిశ్రామిక వాడలోని భూముల వ్యవహారం తీవ్ర వివాదం
- ముఖ్యంగా నగరిలో మంత్రి అరాచకాలు
- ఆలయాల్లో వీఐపీ దర్శనాల పేరిట డబ్బులు వసూలు

**అమరావతి, మేజర్‌న్యూస్:** అధికారంలోకి రాకముందు ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమైనాయి మంత్రి రోజమ్మ అని నగరి నియోజక వర్గం ప్రజలు ప్రశ్నిస్తున్నారు. హామీలన్నీ గాల్లో కలిశాయని, ఈ సారి హామీలు, వైకాపా తరపున రోజా గెలిచే మాట గాలిలోనే అని తేలిపోతోందని ప్రజలే చెబుతున్నారు. మంత్రి రోజా ఇచ్చిన హామీలు పక్కన పెడితే ప్రజలకు అందుబాటలో లేకపోవడం, స్థానిక నేతలతో కలిసి ఉండకపోవడం ప్రజల్లో వ్యతిరేకత ఎక్కువగానే కనిపిస్తోంది. ఈసారి రోజా గెలవడం కష్టమని తేలిపోయింది. అలాగే సీఎం జగన్ హామీలు కూడా ఇవ్వకపోవడం ఆమెకు పార్టీ నేతల పరంగా, ప్రజల పరంగా వ్యతిరేకత వస్తోంది. దీంతో టీడీపీకి గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ప్రజలు చెబుతున్నారు. అలాగే ఆలయాల్లో స్వామివార్ల దర్శనానికి వీఐపీల పేరుతో భక్తుల నుండి డబ్బులు వసూళ్లకు పాల్పడుతోందని ఆరోపణలు ఎక్కువగా ఉన్నాయి. కాగా ఆమె ఇచ్చిన హామీలు, నిలిచిపోయిన హామీలు ఇలా ఉన్నాయి...

**హామీ!:** గాలేరు నగరి ప్రాజెక్టు పనులను పూర్తి చేస్తాం
**ప్రస్తుత పరిస్థితి?:** ఎన్నికల ముందు నగరి నుంచి తిరుమలకు పాదయాత్ర చేశారు. అయితే ఈ ఐదేళ్ల కాలంలో గాలేరు నగరి పనులకు సంబంధించి ఒక తట్ట మట్టి కూడా తీయలేదు.
**హామీ!:** పుత్తూరులో 100 పడకల ప్రభుత్వాసుపత్రి నిర్మాణం
**ప్రస్తుత పరిస్థితి ?:**
ఎన్నికల సమయంలో పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా నిర్మాణం చేపడుతామని రోజా చెప్పారు. అయితే దీనిపై ముఖ్యమంత్రి తో పాటు వైద్య ఆరోగ్య శాఖ మంత్రులైన విన్నవించిన ఆమె వంద పడకల ఆసుపత్రిని సాధించలేకపోయారు.
**హామీ!:** గాజుల మన్యం చక్కెర ఫ్యాక్టరీ పున ప్రారంభం
**ప్రస్తుత పరిస్థితి?:**
రాష్ట్రంలో అధికారం లేని సమయంలో ఈ ఫ్యాక్టరీ ఎదుట పలుమార్లు రోజా ధర్నా చేపట్టారు. అధికారంలోకి వచ్చా కూడా ఫ్యాక్టరీ

03 పేజీలో

## బీసీల అభ్యున్నతే వైకాపా అజెండా

**- జగన్‌తోనే బీసీల రాజ్యాధికారం.. రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు**

గూడూరురూరల్ మేజర్‌న్యూస్: వెనేకబడిన వర్గాలకు న్యాయం జగనన్నతోనే సాధ్యమని, త్వరలో జరగబోవు ఎన్నికల్లో బీసీలందరూ వైకాపాను గెలిపించాలని రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు కోరారు. గూడూరు పట్టణంలోని సాయినగర్ లో ఏర్పాటైన పీవీఆర్ కల్యాణ మండపంలో సోమవారం జయహో బీసీల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ ఆత్మీయ సమావేశానికి నియోజక వర్గంనుండి విరివిగా బీసీల నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. ఈ సదస్సుకు హాజరైన రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, ఎంపీ అభ్యర్థి గురుమూర్తి, ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్, స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ, బీసీ సంఘం నేత ఆర్.క్రిష్ణయ్య, ఎమ్మెల్సీ పోతుల సునీత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ బీద మస్తాన్ రావు మాట్లాడుతూ...బీసీలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేసిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. జగనన్న ప్రభుత్వంలో 11 మంది బీసీలకు పదవులు ఇచ్చారని గుర్తు చేశారు. ఏ ప్రభుత్వం లోనూ బీసీలకు న్యాయం జరగలేదని,వైకాపా హయాంలోనే

మిగతా 8లో



## పోల్ టాక్స్ తగ్గింపునకు కృషి

**- ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు**



8లో

## పారదర్శకంగా పోస్టల్ బ్యాలెట్



8లో

## నల్లమల అడవుల డాన్..!

- పదేళ్లు వైసిపి ఎమ్మెల్యేలకు ఎన్నికల్లో ఫండ్స్ అందజేసిన ఘనుడు
- ఐదు మంది వైయస్సార్సీపి బడా నేతల అండదండలు
- 2024లో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో రాజకీయాలలోకి రంగప్రవేశం
- చిత్తూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్నికల బరిలో



**అమరావతి, మేజర్‌న్యూస్:** నల్లమల అడవుల డాన్... చిత్తూరు వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి అని చిత్తూరు ప్రజలు పిలుచుకోవడం పరిపాటి. అయితే ఐదు మంది వైయస్సార్సీపి బడా నేతల సహాయ సహకారాలతో సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో చిత్తూరు వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థిగా 2024 సార్వత్రిక ఎన్నికల్లో పోటీకి సిద్ధమయ్యారు. 2014, 2019 ఎన్నికల్లో ఐదు మంది ఎమ్మెల్యేలకు రూ. కోట్లాది రూపాయలు ఫండ్స్ అందజేసి వారికి మిత్రుడయ్యాడు. చిత్తూరు ఎస్ఆర్ పురానికి చెందిన ఈయన చరిత్ర మొత్తం అవినీతిమయం. పదేళ్ల క్రితం ఎర్రచందనం వ్యాపారం చేసుకుంటూ

మిగతా 8లో

**Format C-1**

**(for candidate to publish in Newspapers ,TV)**

**Declaration about criminal cases:**

(As per the judgment dated 25th September, 2018, of Honorable Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors.Vs. Union of India & Anr)

Name and address of candidate : **Pasim Sunil Kumar,** S/o Late Penchalaiah D.No.3-354, Ashok Nagar, East Gudur Gudur, Tirupathi-524101.

Name of political party : **TELUGU DESAM**

Name of Election : **ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY ELECTIONS (APLA)-2024**

*Name of Constituency : **120- GUDUR(SC)**

I, **PASIM SUNIL KUMAR** S/o Late Penchalaiah (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending criminal cases**

| Sl. No. | Name of the Court | Case No. and Dated | Status of Case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | Not Applicable | Crime No: 216/2023 Dt: 04.10.2023 | Case is Under Investigation | Sec U/S 143 -Punishment Sec U/S 341 IPC -Punishment for wrong full restraint Sec U/S 149 IPC-Every member of unlawful assembly guilty of offence committed in precaution of the common object |
| 2. | Not Applicable | Crime No: 117/2023 Dt: 09.09.2023 | Case is Under Investigation | Sec U/S 151 Cr P.C-Knowingly joining are continuing in assembling of 5 or more persons after it has been, common dent to disperse |
| 3. | Not Applicable | Crime No : 123/2022 Dt: 14.07.2022 | Case was treated as AD | Sec U/S 151 Cr P.C Knowingly joining are continuing in assembling of 5 or more persons after it has been, common dent to disperse |
| 4. | Not Applicable | Crime No : 151/2022 Dt: 26.11.2022 | Case is Under Investigation | Sec U/S 143 IPC-Punishment Sec U/S 341 IPC-Punishment for wrong full restraint Sec U/S 149 IPC - Every member of unlawful assembly guilty of offence committed in precaution of the common object |
| 5. | Not Applicable | Crime No : 295/2021 Dt: 06.12.2021 | Case is Under Investigation | Sec U/S 341 IPC -Punishment for wrong full restraint Sec U/S 188 IPC-Disobedient to order duly promulgated by public servant Sec U/S 269 IPC-To Neglect act likely to spread infaction of disease dangerous to life Sec U/S 270 IPC - Maligent act likely to spread infection of life disease dangerous of life Sec U/S 271 IPC - Disobedient to quarantine rule Sec r/w 149 IPC-Everymemberof unlawful assembly gilty of offence committed in pracicution of the common object |
| 6. | Not Applicable | Crime No : 199/2021 Dt: 04.12.2021 | Case is Ch/17.07.23 and waiting CC no | Sec U/S 143 IPC - Punishment Sec U/S 341 IPC- Punishment for wrong full restraint Sec U/S 290 IPC - Punishment for public newcense in case not otherwise provided for Sec U/S 269 IPC - To Neglect act likely to spread infaction of disease dangerous to life Sec U/S 270 IPC - Maligent act likely to spread infection of disease dangerous of life Sec U/S 149 r/w- Every member of unlawful assembly gilty of offence committed in pracicution of the common object IPC Sec 3 of AP Emedicap.1897 & Sec 32- Penalty for disobeying orders issued under last three sections |
| 7. | Not Applicable | Crime No : 198/2021 Dt: 04.12.2021 | Case is Under Investigation | Sec U/S 143 IPC - Punishment Sec U/S 341 IPC- Punishment for wrong full restraint Sec U/S 290 IPC - Punishment for public newcense in case not otherwise provided for Sec U/S 269 IPC - To Neglect act likely to spread infaction of disease dangerous to life Sec U/S 270 IPC-Maligent act likely to spread infection of disease dangerous of life Sec U/S 271 IPC - Disobedient to quarantine rule Sec U/S 188 IPC - Disobedient to order duly promulgated by public servant Sec U/S 149 r/w- Every member of unlawful assembly guilty of offence committed in prosecution of the common object |
| 8. | Not Applicable | Crime No : 159/2021 Dt: 20.10.2021 | B/O | Sec U/S 151 Cr P.C Knowingly joining are continuing in assembling of 5 or more persons after it has been, common dent to disperse |
| 9. | Not Applicable | Crime No : 147/2021 Dt: 09.08.2021 | B/O | Sec U/S 151 Cr P.C Knowingly joining are continuing in assembling of 5 or more persons after it has been, common dent to disperse |
| 10. | Not Applicable | Crime No : 145/2021 Dt: 04.09.2021 | B/O | Sec U/S 151 Cr P.C Knowingly joining are continuing in assembling of 5 or more persons after it has been , common dent to disperse |
| 11. | Not Applicable | Crime No : 140/2021 Dt: 04.09.2021 | U/I | Sec U/S 269 IPC - To Neglect act likely to spread infaction of disease dangerous to life Sec U/S 270 IPC- Maligent act likely to spread infection of disease dangerous of life |
| 12. | Not Applicable | Crime No : 14/2021 Dt: 20.01.2020 | B/o | Sec U/S 151 Cr P.C Knowingly joining are continuing in assembling of 5 or more persons after it has been , common dent to disperse |

తరువాయి భాగం 3 పేజిలో

| | | | | |
|---|---|---|---|---|
| 13. | Not Applicable | Crime No : 44/2012 Dt: 28.05.2021 | B/o | Sec U/S 151 Cr P.C Knowingly joining are continuing in assembling of 5 or more persons after it has been , common dent to disperse |
| 14. | Not Applicable | Crime No : 21/2009 Dt: 12.02.2009 | B/o | Sec U/S 151 Cr P.C Knowingly joining are continuing in assembling of 5 or more persons after it has been, common dent to disperse |

(B) Details about cases of conviction for criminal offences:

| Sl. No. | Name of the Court & date(s) of order(s) | Description of offence(s) & Punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1 | NIL | NIL | NIL |

**Sd/- Pasim Sunil Kumar**
**Candidate for Telugu Desam party, 120-Gudur (SC)**

## నల్లమల అడవుల డాన్..!

**(మొదటి పేజీ తరువాయి...)**

కోట్లాది రూపాయలు సంపాదించుకున్నాడు. ఆ డబ్బులతో ఒకపక్క ఎర్రచందనం మరోపక్క రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటూ ఉంటున్న నేపథ్యంలో 2019 లో వైసీపీ అధికారంలోకి రావడంతో ఆయన వ్యాపారాలు మూడు పూలు ఆరు కాయలుగా కొనసాగుతూ వచ్చింది... వస్తోంది... దీంతో చిత్తూరులో ఎర్రచందనం డాన్ గా గుర్తింపు పొందారు. అంతేకాకుండా ఎన్నో పర్యాయాలు జైలుకు వెళ్లిన నేపథ్యం. గత రెండు ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థులకు పార్టీ విజయానికి దోహదపడిన నేపథ్యంలో వైసిపి అధిష్టానం పెద్దలు కింది స్థాయి కేడర్ నుంచి ఆయనకు నిండు ఆశీస్సులు పొందారని చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో ప్రధానంగా ఐదు మంది బడ నేతల సహాయ సహకారాలతో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశీస్సులతో 2024 సార్వత్రిక ఎన్నికల్లో చిత్తూరు వైఎస్ఆర్సిపి పార్టీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగారు. ఆయన కు రాజకీయ నేపథ్యం ఎక్కడా లేదు. మొత్తం మీద ఆయనది అంతా అవినీతి సామ్రాజ్యం. ఇలాంటి వ్యక్తికి వైఎస్సార్సీపీ తరఫున చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి సీటు ఇవ్వడం ఏమిటని చిత్తూరు ప్రజలు ఓటర్ల నుంచి పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇతని 2024 ఎన్నికల్లో చిత్తూరు ఓటర్లు ప్రజలు ఛీ కొడతారా ...?లేకుంటే ఆదరిస్తారా ...?అనేది కొద్ది రోజుల్లో తేల నుంది.

## చేరికలతో తెలుగుదేశంలో ఊపందుకున్న జోష్

**గూడూరురూరల్, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నకి లసందర్భంగా నియోజకవర్గంలో సాగతున్న చేరికలతో తెలుగుదేశం పారట్ఈలో జోష్ నెలకొంది. గూడూరు పట్ట ణం నుంచి, రూరల్ మండలం, చిల్లకూరు, కోట, చిట్ట మూరు, వాకాడు మండలాల్లో చేరికలు ఎక్కువగా ఉన్నాయి. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అన్న నమ్మకం ప్రజల్లో నెలకొందన్నారు. కూటమి ప్రకటించిన సంక్షేమ పథకాలు ప్రజలను ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు. సామవారం గూడూరు పట్టణంలోని అశోక్ నగర్ లో ఉన్న టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్ నివాసం వద్ద చిల్లకూరు మండలం కలవ కొండ గ్రామానికి చెందిన 200 కుటుంబాలు కోట మండలం ఉత్తమ నెల్లూరు గ్రామానికి చెందిన యువకులు టిడిపి పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ ందర్భంగా ఎంఎల్ఏ అభ్యర్థి సునీల్ కుమార్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో ఎటువంటి అభివృద్ధి లేకపోవడంతో అనేక గ్రామాల నుండి ప్రజల స్వచ్ఛందంగా



తరలివచ్చి టిడిపిలో చేరుతున్నారని అన్నారు పార్టీలో చేరిన వారందరికీ అందుబాటులో ఉంటామని ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తామని వెల్లడించారు అందరూ కలిసికట్టుగా రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా నన్ను ఎంపీగా వరప్రసాద్ గెలుపుకు కష్టపడి పని చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర రెడ్డి ,లింగారెడ్డి, రాజశేఖర్ ,వెంకటేశ్వర్లు ,మురళి ప్రసాద్ ,బాబు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ఏపీ అభివృద్ధిని తిరోగమనం పట్టించింది

**గూడూరు, మేజర్‌న్యూస్:** ఏపీ అభివృద్ధిని సిఎం జగన్ మోహన్ రెడ్డి తిరోగమనం పట్టించారని ఉమ్మడి నెల్లూరుజిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్



రావు విమర్శించారు. చిల్లకూరు మండలంలోని అన్నంబాక గ్రామంలో సోమవారం ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుక పడిందని, జగన్ హయంలో అభివృద్ధి జరిగింది శూన్యమని, అవినీతి మాత్రం పెద్ద యెత్తున జరిగిందన్నారు. ఎన్డీఏ కూటమితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని జరగబోయే ఎన్నికల్లో వైసీపీని తరిమి కొట్టి ఎన్డీఏ కూటమి తిరుపతి ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ రావుకు కమలం గుర్తుపై, ఎంఎల్ఏ అభ్యర్థి సునీల్ కుమార్ గారికి సైకిల్ గుర్తు పై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు అలకుంట సుబ్రమణ్యం, టీడీపీ నాయకులు పొనక వేణుగోపాల్ రెడ్డి, శేషయ్య జనసేన నాయకులు సోమిసెట్టి మనోజ్ కుమార్, సుమన్, మధు, బాలాజీ, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఈ సారి గెలుపు గోవిందే..!

**(మొదటి పేజీ తరువాయి...)**

పున ప్రారంభించలేకపోయారు

**హామీ!:** వడమాల పేట విజయపురం మండలాల్లో పారిశ్రామిక వాడల ఏర్పాటు

ప్రస్తుత పరిస్థితి?: ఇప్పటివరకు అడుగులు పడలేదు. కోసల నగర్ణం పారిశ్రామిక వాడలోని భూముల వ్యవహారం తీవ్ర వివాదం అయింది. అక్కడ అనర్హుల పేర్లను రికార్డుల్లో చేర్చి వారికి పరిహారం ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నారు అన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటివరకు దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేయలేదు. దీనివల్లనే అక్కడ పారిశ్రామిక వాడలో రహదారులు ఇతర మౌలిక వసతులు కల్పన ఆగిపోయింది

**– నగరిలో మంత్రి రోజా అరాచకాలు**

నగరిలో 2019 అధికారం చేపట్టిన అనంతరం తన అన్నదమ్ములైన కుమారస్వామి రెడ్డి, రాంప్రసాద్ రెడ్డి, భర్త సెల్వమణిలు తమ అనుచరులను వెంటపెట్టుకొని అందిని కాడికి దోచుకున్నారు. వడమాల పేట మండలం పాదిరేడు గ్రామం వద్ద ఏ పి ఐఐసీ కోసం భూములు సేకరించారు. తరువాత తిరుపతి తిరుమల దేవస్థానం ఉద్యోగులకు కేటాయించారు. ఈ భూముల సేకరణలో ప్రభుత్వం వద్ద ఓ ధర నిర్ణయించి లబ్ధిదారులకు మరో ధర నిర్ణయించుకున్నారు. ఈ విషయంలో సుమారు 10 కోట్ల మేర చేతులు మారినట్లు ఆరోపణలు ఉన్నాయి. వడమాల పేట మండలం అంజయ్యరమ్మ కనుమ మరియు పూడి రోడ్డులో క్వారీలు ఏర్పాటు చేసి గ్రావెల్ ద్వారా సుమారు రెండు కోట్లు దండుకున్నారు. పడమాల పేట మండలం అంజీరమ్మ కనుమ వద్ద తుడ అప్రూవల్ తో తుడా ఆధ్వర్యంలో మధ్యతరగతి ప్రజల కోసం ఫ్లాట్లు విక్రయించేందుకు ఏర్పాటు చేశారు. అదే ప్రాంతంలో ఉన్న డీకేటి భూములను కొనుగోలు చేసి తుడా ద్వారా భూసేకరణ చేసేలా ఒత్తిడి తెస్తున్నారు. ఈ భూ సేకరణ ద్వారా సుమారు 10 కోట్ల వరకు చేతులు మారే అవకాశం ఉంది. వడమాలపేట మండలం టోల్ గేటు వద్ద భూదానోద్యమ భూముల రికార్డులను మార్చి రియాల్టర్లకు అమ్మేశారు. ఇందులో ఐదు కోట్ల వరకు చేతులు మారాయి. పుత్తూరు మున్సిపాలిటీలో ఓ రియల్ ఎస్టేట్ భూమి రిజిస్ట్రేషన్ కాకుండా నిలిపివేశారు. ఇందుకుగా నా రియల్ ఎస్టేట్ ఎమ్మెల్యేకు 60 లక్షలు సమర్పించుకున్నారు. అంతేకాకుండా నియోజకవర్గంలో లేఅవుట్లు వేస్తే ఎకరాకు 10 లక్షల కప్పం కట్టాల్సిందే. ఈ దెబ్బతో నియోజవర్గం వదిలి రియల్ ఎస్టేట్లు పక్క నియోజకవర్గాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేసుకుంటున్నారు. పుత్తూరులో 50 ఇటుక బట్టీలు సంబంధించి ఎర్ర మట్టిని తోలుకునేందుకు చేతులు మారాయి. అలాగే పుత్తూరు మండలంలోని కోటి రూపాయల మేర తమ అనుచరులు దోచుకున్నారు. నగరిలో తమిళనాడుకు చెందిన ఓ వ్యక్తి నుంచి రూ. 2 కోట్ల విలువ చేసే భూమిని 50 లక్షలకు బెదిరించి రాయించుకున్నారు. నగరిలో కంకర వ్యాపారస్తుల నుంచి నెల నెల మామూలు వసూలు చేస్తున్నారు. అంతేకాకుండా ఓ క్వారీ యజమాని నుంచి కోటి రూపాయలు డిమాండ్ చేసి తీసుకోగా ఆ బాధలో గుండెపోటుతో మృతి చెందాడు. నియోజకవర్గంలోని నగిరి నింద్ర విజయపురం మండలాల నుంచి ఇసుక అక్రమంగా తరలించి 20 కోట్లకు పైగా సంపాదనను గడిచారు. విజయపురం మండలంలోని పాతర్కాడు మహారాజపురం అడవుల్లో గ్రావెల్ మట్టిని అనుమతికి మించి తవ్వేసి తమిళనాడుకు తరలించి కోట్ల రూపాయల్లో వ్యాపారాన్ని కొనసాగించారు. విద్యుత్ సబ్స్టేషన్ లో 25 షిఫ్ట్ ఆపరేటర్ పోస్టులను 12 లక్షలకు అమ్ముకున్నారు. అలాగే నియోజకవర్గంలోని అంగన్వాడి సూపర్వైజర్ పోస్టులకు ఐదు లక్షల మేర వసూలు చేసినట్లు సమాచారం. పుత్తూరు పురపాలక ఎన్నికల సమయంలో ఎస్సీ కౌన్సిలర్ కు చైర్మన్ పదవి ఇస్తామని చెప్పి 52 లక్షలు బేరం కుదుర్చుకొని రోజా సోదరుడు కుమారస్వామి రెడ్డి తీసుకున్నారు. అయితే చైర్మన్ పదవి ఇవ్వకపోవడంతో తమ డబ్బులను తమకు ఇవ్వాలంటూ లేనిపక్షంలో మీడియా వద్దకు వెళ్తామని చెప్పడంతో మీరిచ్చి 29 లక్షలే అంటూ తొమ్మిది లక్షలు అప్పు చెప్పి మిగిలినది తర్వాత ఇస్తామని చెప్పడం కొన్ని నెలల తరువాత బాధ్యత కౌన్సిలర్ తిరుపతి మీడియా దృష్టికి వెళ్లగా కొంత డబ్బులు అందించినట్లు తెలుస్తోంది.

## టీడీపీకి అందని ద్రాక్షే..!

**(మొదటి పేజీ తరువాయి...)**

గంగాధర నెల్లూరుకు వైసీపీకి దీటైన వ్యక్తిని నియమించాలన్న తపనతో నారా చంద్రబాబు నాయుడు థామస్ కు టిడిపి పార్టీ టికెట్ ఇప్పించడం జరిగింది. థామస్ విజయం కోసం నారా చంద్రబాబు నాయుడు గంగాధర నెల్లూరులో ఇటీవల రా కదలిరా బహిరంగ సమావేశాన్ని నిర్వహించి కార్యకర్తల్లో నూతన ఉత్తేజాన్ని నింపారు. కానీ థామస్ జీడి నెల్లూరులోని ఆరు మండలాల్లోని కార్యకర్తలను సమైక్యపరచలేకపోయారన్న విమర్శ టిడిపి కార్యకర్తల్లో గుసగుసలాడుతోంది. నియోజకవర్గంలో 2014 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వైసీపీ అభ్యర్థి చేతిలో సుమారు 25 వేల ఓట్ల తేడాతో ఓటమి చెందినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇదే రీతిలో 2019 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి 45 వేల ఓట్ల పైచిలుకు తేడాతో ఓటమి చెందారు. వీటి లెక్కలను పరిగణలోకి తీసుకున్న నారా చంద్రబాబు నాయుడు ఎలాగైనా జీడీ నెల్లూరు పీఠం టిడిపి వశం కావాలని గట్టి పట్టుదలతో ఉన్నట్లు తెలుస్తోంది. కానీ థామస్ కార్యకర్తలకు అందుబాటులో ఉండరని, వ్యాపార కార్యకలాపాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని, నియోజకవర్గానికి అందుబాటులో లేరన్న విమర్శలు మెండుగా వినిపిస్తున్నాయి. ఆరు మండలాల్లోని ఒక్కొక్క మండలంలో ఇద్దరు లేక ముగ్గురు వ్యక్తుల మాటలు విని పార్టీకి అహర్నిశలు కష్టపడి పనిచేసిన కార్యకర్తలను విస్మరించారాన్న ప్రచారం గట్టిగా వినిపిస్తోంది. దీంతో అహర్నిశలు పార్టీకి కష్టపడిన నిజమైన కార్యకర్తలు నిస్సహాయతకు గురవుతున్నట్లు ఆ పార్టీ వర్గీయులే చర్చించుకుంటున్నారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి 2024 ఎన్నికల్లో ఓటు బ్యాంకు ఉన్నప్పటికీ థామస్ వ్యవహార శైలిని జీర్ణించుకోలేనికార్యకర్తలు కప్పదాట్లకు పాల్పడే అవకాశం ఉన్నట్లు పలువురు రచ్చ బండ్ల వద్ద చర్చించుకుంటున్నారు. దీంతో వైసిపి అభ్యర్థి కృపా లక్ష్మి కి కాలం కలిసి వచ్చిందని పలువురు అంటున్నారు. గత పది సంవత్సరాలుగా నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించిన తన తండ్రి డిప్యూటీ సీఎం నారాయణస్వామి కి ఉన్న ఆదరణ తో పాటు థామస్ పై ఉన్న వ్యతిరేకతతో తెలుగుదేశం కార్యకర్తలు వైసీపీకి మద్దతు ప్రకటించే పరిస్థితులు నిండుగా ఉన్నట్లు కృపా లక్ష్మి తన సన్నిహితులతో చర్చించినట్లు సమాచారం.. ఇక ప్రచార శైలిలో థామస్ వెనకబడి ఉన్నారని, ఖర్చులు సైతం ఎందుకు పెట్టాలన్న ఎదురు ప్రశ్నలు సంధించడంతో కార్యకర్తలు మానసిక కుంగుబాటులకు గురవుతున్నట్లు తెలుస్తోంది.తాను చెప్పినట్లే కార్యకర్తలు నడుచుకోవాలని ఆదేశాలను సంధించడం కార్యకర్తలకు మింగుడు పడడం లేదు.. ఒక్కొక్క క్లస్టర్ కు 5000 రూపాయలు చెల్లించి చేతులు దులుపుకోవడంతో, ప్రచారం ఏ విధంగా చేయాలంటూ కార్యకర్తలు నిట్టూర్పును విడుస్తున్నారు.వీటన్నిటిని పరిగణలోకి తీసుకున్న కొంతమంది కార్యకర్తలు తెలుగుదేశం పార్టీకి దూరమవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.థామస్ వ్యవహార శైలి మారకపోతే పెద్ద మూల్యాన్ని చెల్లించుకోవలసిన పరిస్థితి ఏర్పడనున్నట్లు టిడిపి కార్యకర్తలు బాహాటంగా తెలియజేస్తున్నారు. ఏది ఏమైనా జీడి నెల్లూరులో హ్యాట్రిక్ విజయం కోసం డిప్యూటీ సీఎం నారాయణస్వామి గట్టి పట్టుదలతో ఉన్నట్లు తెలుస్తోంది. తెలుగుదేశం కార్యకర్తలు చాప కింద నీరు లాగా వైసీపీకి మద్దతు ప్రకటిస్తే థామస్ విజయం నల్లేరుపై నడకలాగా మారే పరిస్థితి ఏర్పడే అవకాశం ఉన్నట్లు నియోజకవర్గంలోని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# వైసీపీకి బై... బై... అంటున్న నేతలు

- రోజురోజుకీ కుటమికి పెరుగుతున్న ఆదరణ
- వైసీపీ నుంచి టీడీపీలోకి క్యూ కడుతున్న నేతలు
- 300 మందితో గంగమ్మ ఆలయం మాజీ చైర్మన్ చింత భరణి యాదవ్ టీడీపీలో చేరిక



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతిలో భూమనతో ఉండలేక ఆ పార్టీలోని ముఖ్య నాయకులు బై.. బై.. అంటున్నారు. రోజురోజుకీ అధికార పార్టీ పెట్టిన మానసిక శోభ భరించలేక తమను నమ్ముకున్న వారికి ఏం చెప్పాలో తెలియక భూమన చేసిన తప్పులకు నిందలు మోయలేక నేతలు స్వచ్ఛందంగా బయటకు వస్తున్నారు. ఇటీవల ఇద్దరు కార్పొరేటర్లు రాగా, వెంటనే మరో ఇద్దరు కార్పొరేటర్లు వైసీపిని వీడారు. 27వ డివిజన్ వైసిపి కీలక నేత ఆ పార్టీని వీడి టిడిపిలో వైసీపీ నేతలు క్యూ కడుతున్నారు. సోమవారం గంగమ్మ ఆలయం మాజీ చైర్మన్, 27 వ డివిజన్ వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు చింతా భరణి యాదవ్ తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. భరణి యాదవ్‌తో పాటు ఆయన మద్దతుదారులు 300 మంది టిడిపిలో చేరారు. టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహయాదవ్ భరణి యాదవ్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించుగా... ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు భరణి యాదవ్ అనుచరులకు టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే బిల్డర్ కొమ్ము చెంచయ్య యాదవ్‌కు మబ్బు దేవనారాయణ రెడ్డి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. భరణి యాదవ్‌తో పాటు టిడిపిలో చింతా సురేష్ యాదవ్, మాజీ గంగమ్మ గుడి పాలకమండలి సభ్యుడు రాజేశ్వర రావు, సి.మునికృష్ణ, శివ, బాషా, సుకుమార్, వినోద్, ముని, ఉదయ్, ప్రేమ్, లోకేష్, మణి యాదవ్, దినకర్, అనీల్, తుల్లా, రాజా, వంశీలతో పాటు మూడు వందల మంది తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు గెలుపుకు చిత్తశుద్ధితో పనిచేస్తామని చింతా భరణి యాదవ్, కొమ్ము చెంచయ్య యాదవ్‌లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పులిగోరు మురళీకృష్ణా రెడ్డి, వూకా విజయ్ కుమార్, ఆర్సీ మునికృష్ణ, ఈతమాకుల హేమంత్ కుమార్ యాదవ్, కంకణాల రజినీకాంత్ నాయుడు, కృష్ణ యాదవ్, కట్టా జయరామ్, వెంకటాద్రి యాదవ్, దొడ్డ రెడ్డి రామకృష్ణారెడ్డి, పాల్గొన్నారు.

# రాక్షస పాలనకు చరమగీతం పాడాలి

- సంక్షేమానికి ఓటేద్దాం - చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేద్దాం
- ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో రాక్షస పాలనకు చరమగీతం పాడాలని ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ పిలుపు నిచ్చారు. ఈ మేరకు సోమవారం నగరంలోని 45, 46, 47, 48, 49 డివిజన్లో పరిధిలోని పంటరంపల్లి పాంచాలి పురం రాజు గుడి ఓబన పల్లి కాలనీ దుర్గా కాలనీ కోడిగుట్ట ప్రాంతాల్లో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ప్రజా గళం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల్లోని ప్రజలతో బహిరంగ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ పాలనలో ప్రజలు పడుతున్న ఇక్కట్లను గుర్తు చేశారు. జన రంజక పాలన రావాలంటే రాష్ట్రంలో కూటమి అధికారంలోకి రావాలని ఆ దిశగా ప్రజలంతా ఉమ్మడి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించాలని కోరారు. చిత్తూరు నగరంలో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డ్రైనేజీ వ్యవస్థను నవీకరణ చేస్తామని తెలిపారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సీకే బాబు, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ మేయర్ కటారి హేమలత, టిడిపి నేతలు సీఎం విజయ, కంద, ఈశ్వర్, శ్రీ దుర్గ, 47వ డివిజన్ ఇంచార్జ్ ఉదయ్ కుమార్, జనసేన నేతలు బిజెపి నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూమిలో రాబందులు

- జిల్లా కలెక్టర్ ఆదేశాలు లెక్కచేయని రెవిన్యూ అధికారులు
- నిమ్మకు నీరు ఎక్కినట్లుగా రెవెన్యూ అధికారులు
- రెవెన్యూ అధికారులపై పలు విమర్శలు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని తల్వాపాడు గ్రామం స్వర్ణముఖి నది సమీపంలో ఉన్న సీలింగ్ భూముల ఆక్రమణ విషయంలో స్థానిక రెవెన్యూ అధికారులు చేపడుతున్న కంటితుడుపు చర్యలలో రెవెన్యూ లీలలు తేటతెల్లం అవుతున్నాయి. గ్రామంలోని సర్వే నంబర్ 74 లో 1.5 కోట్లు విలువచేసే 19 సెంట్లు సీలింగ్ భూమిని నాయుడుపేటకు చెందిన బంగారు వ్యాపారస్తుడు,ప్రభుత్వ భూమి ఎక్కడ కనిపిస్తే అక్కడ భూ కబ్జా చేసే నాయకుడు ఇద్దరూ కలిసి గతంలో 19 ప్రభుత్వ భూమిని కబ్జా చేసి తన వెంచర్‌కు రోడ్డు ఏర్పాటు చేసుకున్నాడు.సీలింగ్ భూముల ఆక్రమణలపై గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది.జిల్లా కలెక్టర్ ఆదేశాలను అమలు చేయాల్సిన స్థానిక రెవెన్యూ అధికారులు కంటి తుడుపు చర్యలు చేపట్టి,రెవెన్యూ అధికారులు భూకబ్జాదారులతో లాలూచబడి లక్షలు రూపాయలు ముట్టుకొని నిమ్మకు నీరు ఎక్కినట్టుగా సాగించారు.

రెవెన్యూ అధికారులు రియాల్టర్ తో కుమ్మక్కై భారీగా ముడుపులు అందుకోవడం వల్ల గట్టి చర్యలు చేపట్టడం లేదని స్థానికులు అంటున్నారు.ఇప్పటికే రెండు పర్యాయాలు రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులను తొలగించినప్పటికీ వారిపై ఎలాంటి కేసులు నమోదు చేయకపోవడం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూములో గాడి కొట్టించి గోడలు తీయిస్తామని గ్రామస్తులకు తెలిపి,సీలింగ్ భూముల్లో గాడి కొట్టించి ప్రహరీ గోడను కేవలం 10 శాతం మాత్రమే తొలగించి చేతులు దులుపు కోవడంపై ప్రస్తుతం ఉన్న రెవెన్యూ అధికారులపై తాళాయిపాడు గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు, రెవెన్యూ అధికారులు కలెక్షన్ బాటలో పడి ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా పకిరి గోడను తొలగించకుండా అలాగే గాలికి వదిలేసి నిమ్మకు నీరు ఎక్కినట్లుగా విధులు నిర్వహిస్తున్నారు.సీలింగ్ భూముల ఆక్రమణలపై రెవిన్యూ అధికారులు చర్యలు చేపట్టకపోతే తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు నిరసన ధర్నా కార్యక్రమాలు చేపట్టేందుకు గ్రామస్తుల సిద్ధమవుతున్నట్లు తెలిపారు.



# అక్రమాలకు పాల్పడేందుకే అనుచరులతో నామినేషన్లు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మే 13 పోలింగ్ రోజున తిరుపతి నియోజకవర్గంలో అల్లర్లు సృష్టించడానికి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ రెడ్డి ఆయన అనుచరులు16 మందితో నామినేషన్లు వేయించారని టిడిపి నగర అధ్యక్షులు వట్టికుంట శంకర్ నారాయణ ఆరోపించారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నామినేషన్లు వేసిన 16 మంది అభినయ రెడ్డి చుట్టూ ఉండేవారని, అలాంటిది అభినయ రెడ్డి అభ్యర్థి అయితే వీరందరూ ఎందుకు నామినేషన్లు వేస్తారో ఒక్కసారి ప్రజలు ఆలోచించాలని కోరారు. కుట్ర పూరితమైన ఆలోచనతో మే 13న అల్లర్లు సృష్టించి భయాందోళన వాతావరణం కల్పించడానికి వేసిన ఎత్తుగడ ఈ నామినేషన్లు అన్నారు. తిరుపతి నియోజకవర్గానికి సార్వత్రిక ఎన్నికల్లో 46 మంది అభ్యర్థులు బరిలో నిలబడ్డారని, 46 మందికి ఏజెంట్లను ఎన్నికల అధికారులు ఎలా పోలింగ్ బూత్ లలో కూర్చోబెట్టాలో చర్జనభర్జన పడాల్సిన పరిస్థితులు సృష్టించారన్నారు. చైతన్య యాదవ్, బండ్ల సాయి ప్రసన్నకుమార్, గుర్రాల బాలకృష్ణ ఇలా అభినయ రెడ్డి చుట్టూ ఉండే వీరు కచ్చితంగా పోలింగ్ రోజున బూతుల వద్ద సంచరిస్తూ పోలింగ్ సరళిని గమనిస్తున్నామనే నెపంతో గొడవలు చేయనున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల వ్యవస్థను అపహాస్యం చేసేలా భూమన అభినయ రెడ్డి నడుచుకుంటున్నారని, స్వతంత్రుల మాటున తన అనుచర వర్గాన్ని నిలబెట్టి ఓటింగ్ సరళిని దెబ్బతీసే కుట్రలు జరుగుతాయన్నారు. ఓటర్లను అయోమయం చేయడానికి ఈ కుట్ర నామినేషన్ల ప్రణాళిక అన్నారు. ప్రజలు విజ్ఞులుగా ఆలోచించి కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కార్పొరేటర్ అన్నా అనిత యాదవ్, బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.




# అరాచక పాలన 13తో అంతం

- కూటమి అధికారం చేపట్టడం ఖాయం
- పులివెందులలో పులి గెలుపు కష్టమే
- జనసేన నాయకులు సినీ నటుడు పృథ్వీరాజ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలను అణిచివేత ధోరణితో పరిపాలన సాగించిన జగన్ సర్కార్ మే13తో అంతం అవుతోందని, 136 అసెంబ్లీ స్థానాలు, 21 పార్ల మెంటు స్థానాలతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని జనసేన నాయకులు, ప్రముఖ సినీనటుడు పృథ్వీరాజ్ జోస్యం చెప్పారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ముద్రగడ పద్మనాభ రెడ్డి నామకరణం పోస్టర్లను ఆవి ష్కరించి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రచా రాలకు వెళు తున్నానని ఎక్కడ చూసినా రోడ్లు దీనస్థితి లో ఉంటూ ఆయా ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడడం మేము గుర్తించామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంక్షేమ పథ



కాలు ఆగిపోతాయి అనడం అవాస్తవమైన ప్రచారమ న్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ప్రాంతాలలో ఎన్నికల ప్రచారానికి వెళ్ళినప్పుడు దుర్భర పరిస్థితుల్లో కొన్ని ప్రాంతాలను గుర్తించామ న్నారు. జగనన్న కాలనీలు దెయ్యాల కొంపలుగా మారిపోయాయని స్థానికులే చెబుతున్నారన్నారు. పులివెందులలో యువత ఈసారి మా రెడ్డి కష్టమే అని వారే అంటున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ప్రజలు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వలన ఎదుర్కొన్న సమస్యలను కూటమి అభ్యర్థులకు చెప్పారని, ఎన్నడు ఇటువంటి నియంత పాలనను చూడలేదని ప్రజలే అంటున్నారన్నారు. పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారానికి వచ్చిన సాయిధరంతేజ్ పై వైసిపి మూకలు బీరు బాటిల్‌ను విసిరారని, ఇలాంటి సంస్కృతి రాష్ట్రంలో మే13 తర్వాత కనబడ దన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి వద్ద ఉన్నంతమంది సలహాదారులు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కూడా ఉండరన్నారు. సొంత కష్టం మీద పార్టీ పెట్టి సినిమాలతో వచ్చే ధనాన్ని కౌలు రైతులకు పంచన గొప్ప వ్యక్తిత్వం గల వ్యక్తి పవన్ కళ్యాణ్ అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా అంశాన్నిపై కూడా చర్చిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్క రోజైనా ఎస్వీబీసీ ఛానల్ చైర్మన్ గా ఉండి అక్కడి వాస్తవాలను బాహ్యప్రపంచానికి చూపు తానన్నారు. ఎన్ని ఎత్తులు వేసిన ప్రజలు కూటమికి మద్దతుగా నిలబడుతున్నారని, మే13తో తేటతెల్లం అయిపోతుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో టిడిపి నగర అధ్యక్షుడు వట్టికుంట శంకర్నారాయణ జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మోహిత్ రెడ్డిని గెలిపించండి

**: యెద్దుల చంద్రశేఖర్ రెడ్డి**

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల పార్టీ కన్వీనర్ యెద్ధుల చంద్రశేఖర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సోమవారం సాయంత్రం మండలంలోని అనుప్పల్లి పంచాయతీ పరిధిలోని రెడ్డివారిఇండ్లు, భువనేశ్వరి పురం, ఉప్పిలివంక, రేకులచేను, గడ్డక్రిందపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా మోహిత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. జగనన్న పరిపాలనలో రాష్ట్రాభివృద్ధి చెందిందని సంక్షేమ పథకాలు ద్వారా పేదల తలరాతలు మార్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆ పథకాలను కొనసాగించాలంటే మళ్ళీ ముఖ్యమంత్రి గా వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని చేయాలని ప్రజలను కోరారు కరోనా కష్టకాలంలో ఉన్నప్పుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రతి ఒక్కరిని తన కుటుంబం లా చూసుకున్నారని గుర్తు చేశారు అలాంటి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. గడప గడప లో మహిళలు మంగళహారతులు పట్టి అపూర్వ స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆరిపల్లి గోవర్ధన్ యాదవ్, వైఎస్ఆర్ సిపి నాయకులు కానాల శంకర్ రెడ్డి,కానాల ముని కృష్ణా రెడ్డి , సతీష్ రెడ్డి,దేవరాజులు రెడ్డి, బాబు రెడ్డి,నరహరి రాయలు, బాలమురళి, బాలచందర్ రెడ్డి, చంద్రారెడ్డి,యెద్ధుల చంద్రారెడ్డి, పాపిరెడ్డి, బండి ఎర్రమరెడ్డి వైయస్సార్‌సిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు మహిళలు పాల్గొన్నారు.



# పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రం పరిశీలన

**కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఎన్నికల విధుల లో ఉండి పోస్టల్ బ్యాలెట్‌వినియోగం కొరకు ఎన్నికల విధులు కేటాయించబడిన ఉద్యోగులు, అత్యవసర సేవల వారు నేటి దినం మే 6న రెండో రోజు జిల్లాలో రిటర్నింగ్ అధికారుల పరిధిలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో ప్రశాంతంగా తమ పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించు కుంటున్నారని, శ్రీకాళహస్తి స్కిట్స్ కళాశాల ఫెసిలిటేషన్ సెంటర్ నందు అన్ని రకాల వసతులు ఏర్పాటు చేశామని, అలాగే పార్లమెంట్ నియోజక వర్గ ఈవిఎం కమిషణింగ్ ఉదయం నుండి ప్రారంభమైందని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం 168- శ్రీకాళహస్తి నియోజకవర్గం నందు పోస్టల్ బ్యాలెట్ వినియోగం కొరకు స్కిట్స్ కాలేజ్ శ్రీకాళహస్తి నందు ఏర్పాటుచేసిన పోస్టల్ ఓటింగ్ సెంటర్/ ఫెసిలిటేషన్ సెంటర్ ను, అక్కడ పోస్టల్ బ్యాలెట్ వినియోగం కొరకు వచ్చే వారికి ఏర్పాటు చేసిన వసతులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం అదే ప్రాంగణం లో తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ సంబంధించిన ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ వినియోగం కొరకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు అప్రమత్తంగా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని రిటర్నింగ్ అధికారి శ్రీకాళహస్తి రవిశంకర్ రెడ్డికి సూచించారు. రిటర్నింగ్ అధికారి కలెక్టర్ కు వివరిస్తూ త్రాగునీరు మజ్జిగ, చైర్స్, షేడ్ తదితర కనీస సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. అలాగే పార్లమెంట్ నియోజకవర్గ ఈవిఎం ల కమిషణింగ్ ఉదయం నుండి రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థుల సమక్షంలో ప్రారంభం అయిందని 41 సెక్టర్లుగా 41 టేబుల్‌లతో 9 రౌండ్లలో జరిగేలా ఏర్పాటుతో బెల్ ఇంజనీర్లు, సుమారు 400 మంది సిబ్బంది ఈ ప్రక్రియలో నిమగ్నమయ్యారని సకాలంలో పూర్తి చేస్తామని వివరించారు. బ్యాలెట్ పేపర్ బ్యాలెట్ యూనిట్ నందు ఫిక్స్ చేయడం, కమిషనింగ్ ప్రక్రియ ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు కొనసాగుతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మునిసిపల్ కమిషనర్ రమేష్, తాసిల్దార్ జనార్ధన్ రాజు, సర్వే మరియు స్ట్రాంగ్ రూం సిబ్బంది, ఎన్నికల సెక్షన్ తదితరులు పాల్గొన్నారు.





# ఆర్‌సి.పురం వైసీపీ కీలక నేత టీడీపీలోకి జంప్

**- పులివర్తి నాని సమక్షంలో టీడీపీ తీర్థం**

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రామచంద్రాపురం మండలానికి చెందిన వైసీపీ కీలక నేత ఆ పార్టీకి గుడ్ బై చెప్పేశారు. వైసీపీ డివిజనల్ ఇన్చార్జ్ బాబు యాదవ్ సోమవారం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పులివర్తి నాని ఆయనకు పసుపు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మరో ఏడు రోజుల్లో ఎన్నికలు ఉండగా నాపై నమ్మకంతో పార్టీలో వస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మంచి కోసం అన్ని వర్గాలకు సైకిల్ ఎక్కడం శుభపరిణామం అని పులివర్తి నాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జీవరత్నం యాదవ్, పాలపర్తి సునీల్ యాదవ్, జనార్ధన్ చౌదరి, నరసింహారెడ్డి ఉమాపతి నాయుడు, కొరహరి హరి ప్రసాద్ నాయుడు, మధుసూదన్ రెడ్డి, సోమశేఖర్ శెట్టి, జిల్లా నాగార్జున యాదవ్, ఎస్సీ నాయకులు రవి, చిరంజీవి, హరి, సి,రామాపురం తెలుగుదేశం పార్టీ నాయకులు నరసింహారెడ్డి, రామిరెడ్డి, గిరిధర్ రెడ్డి, రంజిత్ కుమార్ రెడ్డి, ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# టీడీపీ తీర్థం పుచ్చుకున్న కమ్మకండ్రిగ సర్పంచ్

**- పులివర్తి నానికి రికార్డు మెజారిటీ ఇస్తాం**

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రామచంద్రాపురం మండలం కమ్మ కండ్రిక పంచాయతీకి చెందిన వైసీపీ సర్పంచ్ కావ్యలతో పాటు ముఖ్య నేతలు లంబోధర నాయుడు, మేఘనాథ్ నాయుడు, జయరామ్ నాయుడులు సోమవారం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఇంత కాలం పచ్చని గ్రామాల్లో చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందిన చెవిరెడ్డికి ఈసారి తగిన గుణపాఠం చెపుతారని పులివర్తి నాని అన్నారు. నాపై నమ్మకంతో పార్టీలో చేరుతున్న వారి అందరికీ సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు. కమ్మకండ్రిగ పంచాయితీ తెలుగుదేశం పార్టీకి కంచుకోట అని అయితే ఎమ్మెల్యే చెవిరెడ్డి వర్గాలుగా విభజించి రెచ్చిగొట్టి రాజకీయాలు చేశారని కొత్తగా పార్టీలో చేరిన వారన్నారు. తెలుగుదేశం పార్టీకి పంచాయితీ ఏకపక్షంగా నిలుస్తుందని వారు అన్నారు. రికార్డు మెజారిటీ తీసుకువస్తామని పులివర్తి నానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జనార్దన్ చౌదరి, నరసింహారెడ్డి ఉమాపతి నాయుడు, కొరహరి హరి ప్రసాద్ నాయుడు, కోటేశ్వర్ రెడ్డి, గంగాధరం రెడ్డి, ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# గత 5ఏళ్ల పాలన ఓ పీడకల!

**- పర్యాటక కేంద్రంగా రాయలచెరువును తీర్చిదిద్దుతా**

**- కొత్త చట్టం ద్వారా భూముల హక్కులు కోల్పోతాం**

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** గడిచిన 5ఏళ్ల పాలనలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసి, గంజాయి, ఎర్రచందనం, ఇసుక, మట్టి, భూములు కబ్జాలు, దాడులు, దౌర్జన్యాలు, రౌడీయిజం సాగించారని, ఆ పాలనను ప్రజలు ఓ పీడకలలా మరిచిపోవాలని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. సోమవారం రామచంద్రాపురం మండలంలో విస్తృత పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం రామచంద్రాపురం, కమ్మకండ్రిగ, కుప్పం బాదూరు గ్రామాల్లో సభలు సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలచెరువును ప్రాజెక్టు గా తీర్చిదిద్దడమే కాకుండా పర్యాటక కేంద్రంగా తయారు చేస్తామని అన్నారు. స్థానికంగా ఉన్న పరిస్థితులను అర్థం చేసుకుని, ఇరు గ్రామాలకు సమన్యాయం చేస్తానన్నారు. సన్న, చిన్నకారు రైతులైనా, చిరుద్యోగులైనా గుండె మీద చెయ్యి వేసుకుని, కంటి నిండా నిద్రపోతున్నాడన్నా, నలుగురిలో తలెత్తుకుని గౌరవంగా బతకుతున్నాడన్నా భూమి ఉండడమే కారణం. కానీ, మన భూమిని మరొకరు కబ్జా చేస్తే! నిద్రపోతున్న వేళ రాత్రికి రాత్రే రిజిస్ట్రేషన్ చేయించుకుంటే? వినడానికే భయంగా ఉంటుంది కదూ! కానీ, వైఎస్సార్సీపీ ప్రభుత్వం సామాన్యుడికి



భూమిపై హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తోంది. కోర్టులు, చట్టాలు ఉన్నా వాటికి అతీతంగా కొత్తగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ (భూమి హక్కు చట్టం) తీసుకొచ్చిందని పులివర్తి నాని ఆరోపించారు. జీవో 512 తీసుకువచ్చిన వైసీపీ ప్రభుత్వం, భూ వివాదాల పరిష్కారానికి జిల్లాకు ఒక ట్రిబ్యునల్ను ఏర్పాటుకు నిర్ణయించింది. టైటిల్ రిజిస్టర్ ఆఫీసర్ల ద్వారా వివాదాలు పరిష్కారం అవుతాయని ప్రభుత్వం చెప్తున్నా, కోర్టుల జోక్యం లేకపోవడం పలు అనుమానాలు, ఆందోళనలు రేకెత్తిస్తోందన్నారు. భూవివాదాల పరిష్కారానికి చట్టం తెలిసిన న్యాయ వాదులను జగన్ పక్కన పెట్టేశారని, ప్రభుత్వం నియమించే టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ఉంటారన్నారు. అలాగే ఏ వ్యక్తినైనా టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారిగా నియమించవచ్చని నిబంధనలు రూపొందించారని తెలిపారు. అధికార పార్టీ అనుకూల వర్గాన్ని నియమించి భూముల కాజేసే ప్రమాదం లేకపోలేదన్నారు. నూతన భూ హక్కు చట్టం ద్వారా చిన్న, సన్నకారుల రైతులు నష్టపోతారని లాయర్లు గగ్గోలు పెడుతున్నారు. భూ సమస్యను కోర్టుల దృష్టికి తీసుకు రాకుండా ట్రిబ్యునల్కు వెళ్తే అక్కడ అధికార పార్టీ నాయకులకే లబ్ధి జరుగుతుందని బల్లగుద్ది చెప్తున్నారని తెలిపారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి మేనిఫెస్టోతో వైసీపీ డీలా పడిందని పులివర్తి నాని అన్నారు.

అన్ని వర్గాల ప్రజలకు ఆర్థిక చేయూతనివ్వడంతో పాటు.. ఉద్యోగులు, నిరుద్యోగ యువతకు భరోసానిచ్చేలా మేనిఫెస్టో ఉందన్నారు. మరీ ముఖ్యంగా మహిళల ఆర్థిక స్వావలంభనకు మేనిఫెస్టో రాచబాట అని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాలకు మేనిఫెస్టోలో అత్యంత ప్రాధాన్యం కల్పించారని వెల్లడించారు. మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం, దీపం పథకం కింద ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు, యువతకు 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ యువతకు నెలకు రూ.3 వేలు భృతి, తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15 వేలు (కుటుంబంలో ఎంత మందికి ఉంటే అంత మందికి), ప్రతి ఇంటికి ఉచిత కొళాయి కనెక్షన్, ఆడబిడ్డ నిధి కింద ప్రతి మహిళకు నెలకు రూ.1500 (18 సంవత్సరాల నుంచి 59 ఏళ్ల వరకూ) బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం, ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు పెట్టుబడి సాయం, బీసీలకు 50 ఏళ్లకే పింఛన్... ఫింఛన్ నెలకు రూ. 4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు, పూర్తి దివ్యాంగులైతే రూ. 10 వేలు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు... గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్ల ఇంటి స్థలం, వలంటీర్లకు నెలకు రూ.10 వేలు గౌరవ వేతనం వంటి హామీలు ప్రధానమైనవని పులివర్తి నాని వివరించారు. అన్ని నెరవేరాలంటే సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు.

# భూమన కోటకు బీటలు

- కూటమిలోకి భారీ చేరికలు - అయోమయంలో అధికార పార్టీ
- 26వ డివిజన్‌లో 100 మంది యువకులు టీడీపీలో చేరిక

**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నియంతల వ్యవహరిస్తున్న భూమన కోటకు బీటలు వారింది. అధికార పార్టీపై విసుకు చెందిన అ పార్టీ నాయకులు కూటమిలోకి భారీగా చేరు తున్నారు. దీంతో అధికార పార్టీ తలలు పట్టు కుంటూ అయోమయంలో పడ్డారు. సోమవారం పులిగోరు మురళీకృష్ణారెడ్డి ఆధ్వర్యం లో సున్నపు వీధి, నవపేటకు చెందిన 26వ డివిజన్‌కు చెందిన యువకులు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. మణి, సాజ హాన్ సాహెబ్‌లకు మాజీఎమెల్యే సుగుణమ్మ, పార్లిమెంట్ అధ్యక్షులు నరసింహయదవ్ తెలుగుదేశం కండువవా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. జనసేన ఎమెల్యే అభ్యర్తి ఆరణి శ్రీనివాసులు వారందరకి కండువాలు కప్పి మే 13న జరిగే ఎన్నికల్లో నా గెలుపుకి కృషి చేయాలని కోరారు. పార్టీలో చేరిన యువకులు గజమాలతో కూటమి నాయకు లను సన్మానించి



కూటమి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మబ్బు దేవనారాయణ రెడ్డి, జేబీ శ్రీనివాస్, వార్డ్ ప్రెసిడెంట్ గెంజి సుధాకర్ రెడ్డి, ఎస్ వి ఎం వెంకటేష్, చెక్రి, పార్టీ లో చేరిన కన్నన్ మని, సాజహాన్, సాదిక్, రజినీ కాంత్, రఫీ, దినేష్, బబ్బులు పాల్గొన్నారు.

## టీడీపీ గెలుపే ధ్యేయంగా పనిచేద్దాం

**కోట, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ గెలిపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త, నాయకుడు పని చేయాలని టిడిపి మండల ఉపాధ్యక్షుడు పల్లె మల్లు వెంకట కృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని గూడలి పంచాయితీలో ప్రకాశం కాలనీ, విజయ కాలనీలో ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ కరపత్రాలను, మినీ మేనిఫెస్టోను అందజేశారు. వచ్చే ఎన్నికల్లో గూడూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి పాశం సునీల్ కుమార్‌ను సైకిల్ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పల్లె మల్లు వెంకట కృష్ణారెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఘనంగా బొజ్జల గోపాలకృష్ణా రెడ్డి వర్ధంతి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో గోపాలకృష్ణ రెడ్డి వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ముందుగా గోపాలకృష్ణ రెడ్డి సమాధి వద్ద బొజ్జల బృందమ్మ, బొజ్జల సుధీర్ రెడ్డి, జంగాలపల్లి తులసిరామి రెడ్డి, బొజ్జల కుటుంబ సభ్యు లు నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గోపాలన్న చిత్రపటానికి నివాళులార్పించి, గోపాలన్న చేసిన అభివృద్ధిని లఘు చిత్రం ద్వారా విక్షించిన సుధీర్ రెడ్డి, టీడీపీ కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే అవినీతిపై కరపత్రాల కలకలం

- రేణిగుంట పట్టణ వీధుల్లో హల్చల్ - ప్రతిపక్షం కుట్రే అంటున్న వైకాపా నాయకులు

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** ఎన్నికలవేళ శ్రీకాళహస్తిలో రాజకీయం మరింత వేడెక్కింది. అధికార పక్షం వైసిపి, ప్రతిపక్షం పార్టీ టిడిపి అభ్యర్థుల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. నువ్వా నేనా అంటు ప్రచారం హోరెత్తిస్తున్నారు. అయితే రేణిగుంటలో ఎమ్మెల్యే అవినీతిపరుడంటూ రేణిగుంట పట్టణంలోని సోమవారం భారీగా కరపత్రాలు రోడ్డుపై గుర్తుతెలియని వ్యక్తులు చెల్లించడం పట్టణంలో తీవ్ర చర్చ నీయాంశంగా మారింది. సరిగ్గా వారం రోజుల్లో ఎన్నికల సమీఎ స్తున్న తరుణంలో పట్టణ వీధుల్లో ఇలాంటి కరపత్రాలు కనిపిం చడం తీవ్ర చర్చి నియంశంగా మారింది. ఈ ఘటనతో పట్టణం లో ప్రాంతంలో కరపత్రాలు కలకలం రేపాయి. ఈ ఘటనపై స్థానిక వైసీపీ నాయకులు ఇది కేవలం ప్రతిపక్ష నాయకుల కుట్రా అంటూ వైసిపి నాయకులు. ఏదేమైనప్పటికీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇలాంటి కరపత్రాలు తీవ్ర కలకలం రేపాయి.



## ఫ్యాను గుర్తుకు ఓటెయ్యండి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని శ్రీకాళహస్తి నియోజకవర్గం ముదిరాజు సంఘం నాయకులు ఏర్పేడు మండలం, రేణిగుంట మండల ంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వల్లమ కన్నయ్య ముదిరాజ్. శ్రీకాళహస్తి నియోజకవర్గ అధ్యక్షులు భాస్కర్ బోర్డ్ నెంబర్ అమ్మపాలెం పునగాని సుధాకర్. చిన్న ముదిరాజ్ సంఘం మాజీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్డీఏ కూటమి ఇంటింటా ప్రచారం

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** ఎన్డీఏ కూటమి తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు తిరుపతి నగరంలోని 45వ డివిజన్‌లో పలు ప్రాంతాలలో ప్రచారం నిర్వహించి ఇంటింటి కరపత్రాలు పంచుతూ ఎన్డీఏ కూటమిని గెలిపించాలని కోరారు. 45వ డివిజన్ అధ్యక్షులు లోకనాథం యాదవ్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ మేనిఫెస్టో గురించి ప్రజలకు ఓటర్లకు వివరించడం జరిగింది. రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు తీయాలంటే కూటమి అధికారంలోకి రావాలన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో, కూటమి నాయకులు మధుసూదన్ యాదవ్, జగన్నాథం, రవి, కిరణ్, తులసి, సూరిబాబు, బాలరాజు, సుజాత, ఐసమ్మ, నాయుడమ్మ, లోకేష్ నాయుడు పాల్గొన్నారు.



## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి వలసలు

- శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం మర్రిమంద, పాపా నాయుడు పేట గ్రామానికి చెందిన 50 టీడీపి ముస్లిం కుటుంబాలు. వారి అనుచరులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేరిన వారికి షబీనా, షాహియా, ముంతాజ్, మోతి, గుల్షన్, మదర్ బి, పార్విజాన్, రజియా, వసంతమ్మ, దిల్ షాద్, మములాబి, జహీదా, హసీన, హాజీరా, షాహిన, ముంతాజ్, గీస్ బి,రజియా, హదీష్, షాం షాద్, ఫార్వీన్, పాతిమ, ఉమాదేవి, వాహిని, ఫాతిమా, షాహీదా, సునేమ, షకీరా, ఆపిల, జ్యోతి తదితరులకు బియ్యపు మధుసూదన్ రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు ఎంపీటీసీ ఎస్.కె మస్తాన్, డిజె సుధీర్ సర్పంచ్ గౌస్ బాషా, మోటుపల్లి చంద్రశేఖర్, ఈశ్వర్, జయముని సర్పంచ్ చెంగల్ రాజు సర్పంచ్ జనార్ధన్ రాజు మణి, చాన్ బాషా, లాలు, జయరామయ్య, ఇర్షాద్, అజీమ్ భాష, షేక్ రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.



## ఆరణి శ్రీనివాసులను గెలిపించుకుందాం

- ఇంటింటి ప్రచారంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం మహిళ నేత నారిగళం రాధాదేవి



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి ఉమ్మడి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరని శ్రీనివాసులను అఖండ మెజార్టీతో గెలిపించుకుందామని నాయి బ్రాహ్మణ సేవా సంఘం మహిళ నేత కూటమి నేత నారి గళం రాధాదేవి పిలుపునిచ్చారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా సోమవారం నారీ గళం రాధాదేవి ఆధ్వర్యంలో బైరాగి పట్టెడ బండ్ల వీధి కరి మరియమ్మ. గుడి నాలుగు కాళ్ల మండపం ఇసుక విధి తదితర ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఆరని శ్రీనివాసుల అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కూటమి అధికారంలోకి వస్తేనే నాయి బ్రాహ్మణులు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా ఎదుగుతారని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నారి గళం రాధా దేవి తో పాటు సుధాకర్ బుజ్జిబాబు, ప్రసాద్ శ్రీనివాస్, రాము, రామనారాయణ, అవిలాల ముని కృష్ణయ్య దాము కమల్ వెంకీ మధు మహిళా నేతలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైకాపా ప్రభంజనం తథ్యం

- తిమ్మ నాయుడుపాలెంలో హెూరెత్తించిన ఎన్నికల ప్రచారం
- సీనియర్ వైసీపీ నాయకులు యరటపల్లి మధుసూదన్ రెడ్డి

**కోట, మేజర్‌న్యూస్:** ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో వైయస్సార్సీపి ప్రభంజనం సృష్టిస్తుందని గూడూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి మేరీగా మురళీధర్ అత్యధిక మెజారిటీతో గెలుపొందడం ఖాయమని సీనియర్ వైఎస్ఆర్సిపి నాయకులు ఎరటపల్లి మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఎరటపల్లి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో తిమ్మనాయుడుపాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొని బ్రహ్మరథం పట్టారు. ఆయన మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనలోని ఐదేళ్ల కాలంలో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల, ప్రజలకు సంక్షేమ అభివృద్ధి పథకాలతో న్యాయం చేసిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ పూర్తిస్థాయిలో అమలుచేసి ధైర్యంగా ఓటు అడిగే నైతిక హక్కు ఒక్క వైసీపీ ప్రభుత్వానికి ఉందన్నారు. అన్ని వర్గాలకు మేలు చేసిన సీఎం జగన్మోహన్ రెడ్డిని మరొక సారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో గూడూరు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి మేరీగ మురళీధర్ ను తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి మద్దెల గురుమూర్తిని ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి, వైసీపీ నాయకులు పలగాటి వంశీ కృష్ణారెడ్డి, పలగాటి స్రవంత్ రెడ్డి, రవి రెడ్డి, పలగాటి శ్రీనివాసులు రెడ్డి, కాంట్రాక్టర్, రఘురామిరెడ్డి, పలగాటి దశరథరామిరెడ్డి, హరిబాబు రెడ్డి, బంగారు రెడ్డి, ఎరటపల్లి ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ లక్ష్మీ, మాజీ సర్పంచ్ మూర్తి ఆనంద్, ఏఎంసీ డైరెక్టర్ యర్రమతి ప్రసాద్, శేఖర్, మస్తాన్, వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఆరణి వెంటే మేమంతా : మధుసూదన్ యాదవ్

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి ఉమ్మడి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరని శ్రీనివాసులు వెంటే మేమంతా ఉన్నామని 45వ డివిజన్ యూనిట్ ఇన్చార్జి సత్తు మధుసూదన్ యాదవ్ తెలిపారు. సోమ వారం ఉదయం 45 డివిజన్ నందు ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగి ంది. ఈ ప్రచారం 45 డివిజన్లోని శివ జ్యోతి నగర్ ఎర్ర మిట్ట ముత్తు మారెమ్మ గుడి రాముల వారి గుడి వీధి అయ్యప్ప కాలనీ తదితర ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి బ్యాలెట్ నమూనా పత్రం మీ డమ్మీ ఈవీఎం చూపించడం ఓటర్లను గాజు గ్లాస్ గుర్తు వేసే విధంగా అవగాహన చేయడం జరిగింది. కూటమి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను రాబోయే రోజుల్లో ప్రజలకు సంక్షేమ ఫలాలు మహిళలకు నిరుద్యోగ యువతీ యువకు లకు ఉద్యోగాలు కల్పించడం వంటి కార్యక్రమాలు ఓటర్లకు వివరించడం జరిగింది. 45వ డివిజన్ యూనిట్ ఇన్చార్జి సత్తు మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ డివిజన్లోని ప్రతి ఇంటికి వెళ్లి ఆరని శ్రీనివాసులు గాజు గ్లాసు గుర్తుపై ఓట్లు వేసే విధంగా ప్రజల కు అవగాహన కల్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పుంగు నూరు నాయకులు పగిడి గోపాల్ డివిజన్ అధ్యక్షుడు లోకనాథం బూత్ కన్వీనర్లు జగన్నాథం సుజాత రవి మైసమ్మ సూరిబాబు లోకేష్ నాయుడు బాలరాజులు నాయుడమ్మ తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## టీడీపీ అభ్యర్థి విస్తృత ప్రచారం

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండలంలోని పలు గ్రామాల్లో గూడూరు అసెంబ్లీ టిడిపి అభ్యర్థి పాశం సునీల్ కుమార్ సోమ వారం విస్తృతంగా పర్యటించి ప్రచారం నిర్వహించారు. కొండాపురం వడ్డిపాలెం కాశీపురం జాండ్రపేట వాకాడు గొల్లపాలెం సిద్దిగుంటపాలెం, ముట్టెంబాక, తుపిలి, తదితర గ్రామాల్లో టిడిపి, బిజెపి జనసేన కార్యకర్తలు, నాయకులతో కలిసి సునీల్ కుమార్ తనను కూటమి అభ్యర్థి అయిన తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి వరప్రసాద రావును గెలిపించాలని కోరుతూ కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వైసీపీ నుంచి 50 కుటుంబాలు టీడీపీలో చేరిక

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండలం తూపిలి గ్రామంలో ఇన్నమాల ద్వారకానాథ్ రెడ్డి వారి అను చరులు 50 మంది వైసీపీ వారిని తెలుగుదేశం పార్టీ కండువాకప్పి చిల్లకూరు దసరథరామిరెడ్డి, సన్నారెడ్డి విజయ్ శేఖర్ రెడ్డి చేతుల మీదుగా టీడీపీ కండువాలు కప్పి అనుచరులు పిలిమెట్ల చంద్రయ్య, పిలిమెట్ల రమణయ్య, కిషోర్, రవి, రమణయ్య, నాగరాజు, తిరుపాలయ్య, తదితరులకు పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దోసకాయల కృష్ణమూర్తి, పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి, ప్రసాద్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, చరణ్ రెడ్డి, మల్లి రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, తిపలపూడి రమణయ్య, గౌస్ బాషా, శ్రీహరి, జడ్పీటీసీ మాజీ ప్రమీల, గంగాధర్ రెడ్డి, ఆవుల రాము, కొప్పోలు సురేష్, బుజిగేంద్, సునీత, ప్రసాద్, గున్నయ్య, నాగరాజు, రౌతు శివకుమార్, మహేష్, నాయకులు పాల్గొన్నారు.



## ఎన్నికల్లో దౌర్జన్యాలు చేస్తే సహించం

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎన్నికల నిబంధనలకు కట్టుబడి ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులను వైసీపీ నాయకులు బెదిరిస్తున్నారని మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ పునబాక పోలయ్య మండిపడ్డారు. ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలోని టిడిపి నాయకులు ఎన్ని కల నిబంధనల ప్రకారం ప్రచారం చేస్తుంటే వైసీపీ నాయకులు మండలంలోని తెలుగు దేశం పార్టీ నాయకులను బెదిరించి రౌడీయిజంతో రాజకీయం చేసి ఓట్లు దండుకుం టున్నారని తీవ్ర విమర్శలు చేశారు. మండలంలో వైసీపీ మొత్తం ఖాళీ అయిపోయిందని రానున్న ఎన్నికల్లో ఎక్కడ ఓడిపోతాం అన్న భయంతో ధన బలంతో రాజకీయం చేస్తున్నారని అన్నారు.ఇప్పటికే మండలంలోని ప్రజలు జగన్ చేసిన అరాచక పాలనకు విసిగిపోయి ఉన్నారని జగన్ పాలనకు చరమగీతం పాడేదానికి మండలలంలోని ప్రజల సిద్ధంగా ఉండారని వారు తెలిపారు. మరో వారంలో జరగ బోవు ఎన్నికల్లో ప్రజాస్వామ్య బద్ధంగా చట్టం ప్రకారం ఎన్నికలు జరిగే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అలాకాకుండా ఓటర్లను భయ భ్రాంతులకు గురిచేసి ధన బలంతో రాజకీయం చేస్తే టిడిపి నాయకులు చూస్తూ ఊరు కోరని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు ఆరూరు సుబ్రహ్మణ్యం, డీఎస్ మణి, వేలూరు రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.



# తిరుపతి ఓటర్లలో నిశ్శబ్ద విప్లవం!

**- బిజెపి నేత నవీన్ కుమార్ రెడ్డి**

**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:** తిరుపతి నియో జకవర్గ ఓటర్లలో నిశ్శబ్ద విప్లవం చాప కింద నీరులా మారిందని "అగ్నిపర్వతం" బద్దలయ్యే ముందు ప్రశాంతంగా ఉన్నట్లు రాబోవు ఎన్ని కలలో ఓటుఅనే వజ్రాయుధంతో తిరుపతి పవిత్రతను ప్రశాంతతను కోరుకునే ప్రతి ఒక్క రూ కుల మతాలకు ప్రాంతాలకు అతీతంగా ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారంటూ సోమవారం బిజెపి నాయకులు నవీన్ కుమార్ రెడ్డి తిలక్ రోడ్ నిమ్మకాయల వీధి తీర్థకట్ట వీధులలో ఇంటింటి ప్రచారం చేశారు. నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతిలో తరతరా లుగా నివాసం ఉంటున్న స్థానికులు, ఉద్యోగస్తు లు వ్యాపారస్తులు అభద్రతాభావంతో జీవిస్తున్నా రని ఆధ్యాత్మిక నగరంలో రౌడీయిజానికి భూ కబ్జాదారులకు చరమగీతం పాడే రోజులు దగ్గర లోనే ఉన్నాయన్నారు. రాష్ట్రంలో వైకాపా ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రౌడీయి జం రాజ్యమేలుతున్నదని "ల్యాండ్" "శాండ్" "శాండిల్" "లిక్కర్" మాఫియాలకు ఆంధ్ర ప్రదేశ్ కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయిందని



ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతి పవిత్ర పుణ్య క్షేత్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అధి కారాన్ని అడ్డం పెట్టుకొని అవినీతి అక్రమాలతో దర్జాగా ప్రజాధనాన్ని కొల్లగొడుతూ యువతను తమ స్వార్థ ప్రయోజనాల కోసం గంజాయి మత్తుకు బానిసలుగా మార్చేశారన్నారు. తిరు పతి నగరపాలక సంస్థ పరిధిలో గతంలో ఎన్న డూ లేని విధంగా ఆస్తి పన్ను ప్రతి సంవత్సరం 15% పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి ఆస్తి పన్ను విధించే పాత పద్ధతిని తీసుకొస్తామన్నారు. తిరుమల శ్రీవారి దర్శనాన్ని అంగట్లో వస్తువుగా మార్చి ధరలు విపరీతంగా పెంచి దళారీల ముసుగులో అధికార పార్టీ దళారీలు బ్లాక్ మార్కెట్లో సేవా టికెట్లను సినిమా టికెట్లు లాగా అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలపై పన్నుల మోతమోగిస్తున్నారని విద్యుత్ ఛార్జీలు పెంచేశారని,నీటి చార్జీలు,చెత్తపై సైతం పన్ను వేసిన ఘనత గతంతో ఎన్నడూ ఎక్కడా ఏపీ ప్రజలు చూడలేదన్నారు. తిరుపతిలో మాస్టర్‌ప్లాన్ రోడ్ల పేరుతో మాస్టర్ మైండ్ ఉప యోగించి టిడిఆర్ బాండ్ల ముసుగులో కోట్లాది రూపాయలు మెక్కేసారని భూములు కోల్పోయి న బాధితులకు,స్థానికులకు టీడీఆర్ బాండ్లు ఇవ్వకుండా వేదించారని త్వరలో టిడిఆర్ బాండ్లు ఇచ్చి న్యాయం చేస్తామన్నారు. కేంద్రం లో నరేంద్రమోడీ, రాష్ట్రంలో చంద్రబాబు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఏపీకి పూర్వవైభవం రావడం తధ్యంమని తిరుపతి నుంచి పోటీ చేస్తున్న ఆరని శ్రీనివాసులు, వరప్రసాద్‌లను అఖండ మెజార్టీతో తిరుపతి నగర ప్రజలంద రూ కుల మతాలకు ప్రాంతాలకు అతీతంగా గెలిపించాలని నవీన్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో తిరుపతి కోపరేటివ్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ భువన్ కుమార్‌రెడ్డి బిజెపి నాయ కురా లు కవిత, మహేష్, షణ్ముగం ప్రసన్న, లోకేష్, పవన్ సుకుమార్, శరత్, గుణశేఖర్, ఆనంద్, నాగేశ్వరరావు,దీన, బాలాజీ, విజయ్, శ్రీధర్, హరి పాల్గొన్నారు.

## కౌండిన్య నదిలో ఇసుక మాయం : శివ శంకర్

**పలమనేరు, మేజర్‌న్యూస్:** మదనపల్లి రోడ్‌లో ఉన్న ఓ కళ్యాణ మండపం లో విలేకరుల సమావేశాన్ని పలమనేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బి.వి.ఎం.శివశంకర్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కౌండిన్య నదిలో ఉన్న ఇసుక మొత్తం మాయమైందని తెలిపారు. ఒకప్పుడు చంద్రబాబు నాయుడు కూడా కాంగ్రెస్ పార్టీలో ఉన్న వారేనని ఆయన గుర్తు చేశారు. పలమనేరు అభివృద్ధికి తాను కృషి చేస్తానన్నారు. నేను పోలింగ్ కేంద్రం వద్దకు వెళ్ళినప్పుడు అక్కడ అమర్ అన్న నన్ను కలవడం జరిగింది. అదేవిధంగా ఎమ్మెల్యే వెంకటే గౌడ కూడా కలవడం జరిగింది. నాకు సంతోషం కలిగింది. గత పది సంవత్సరాలుగావైయస్సార్ కాంగ్రెస్ పార్టీని చూశారు. తాగునీటి కోసం గ్రామాల్లోని మహిళలు కొట్లాడుకుంటు న్నారన్నారు. కౌండిన్య నదిలో ఉన్న ఇసుకను తరలించేశా రన్నారు. అదే విధంగా పాడి రైతులు ఆవులను అమ్ముకుంటున్నారన్నారు. వాటికి మేత వేయలేక అర్థ కడుపు కసువు వేస్తున్నారన్నారు. అనంతరం సిల్క్ రైతుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. ప్రతి పల్లెలోనూ పట్టణంలోనూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తామని అనుకుంటున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తేఅది నరేంద్ర మోడీ ఖాతాలోకి చేరుతుందన్నారు. అందు వలన మైనార్టీలు క్రిస్టియ న్లు బలిజలు అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించుకోవ లసిన అవసరం ఉందన్నారు. ఈ ఎన్నికల్లో ఓట్ల కోసం నగదుపంచుతారు. అలాంటి వారికిఓటు వేయకుండాకాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిఅభివృద్ధి సాధించుకుందామన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న వారేఅందరూతాను కలిసినంత మాత్రానపార్టీని కలిసి పోతామనడం ఆశయాస్పదమన్నారు. తాను ప్రజలకు సేవ చేయడానికి వచ్చానే తప్ప ఒక్క రూపాయి కూడాతీసుకోనన్నారు. రెండు ప్రభుత్వాలు అభివృద్ధి ఏమిటో చూశారు కదాతానుగెలిచిన వెంటనే అభివృద్ధి ఏమిటో ప్రజలకు చూపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, రవీంద్రారెడ్డి, దొరస్వామి, భాస్కర్ రెడ్డి, మణి, పై రోజ్, సుధాకర్, సిపిఐ నాయకుడు సుబ్రహ్మణ్యం,నాతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సీఎం జగన్‌ది సామాజిక పాలన

**- గత పదేళ్లుగా మతత్వం చిచ్చుతో బీజేపీ కుట్ర**
**- బ్యాక్ వర్డ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు జస్టిస్ ఈశ్వరయ్య పిలుపు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సామాజిక న్యాయ పాలనలో అణగారిని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా దేశంలో సంక్షేమ పాలన అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి అని ఆల్ ఇండియా బ్యాక్ వర్డ్ ఫెరడేషన్ జాతీయ అధ్యక్షుడు జస్టిస్ ఈశ్వరయ్య స్పష్టం చేశారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ప్రస్తుతం రాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో పోటీ రాజ కీయ పార్టీల వ్యవహార తీరుపై మాట్లాడారు. వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షే మం కోసం, సామాజిక న్యాయం, రాజ్యాంగ హక్కుల కోసం ఫెడరేషన్ ద్వారా నిరంతరం తాను పోరాడుతున్నానన్నారు. రాజ్యాంగ హక్కు లు సాధనతో సామాజిక న్యాయం దశగా పాలన సాగినప్పుడే బడుగు బలహీనవర్గాల బతుకులకు భరోసా ఉంటుందన్నారు. ప్రస్తుతం ఎన్నికల వేళ సామాజిక న్యాయం గురించి, సామాజిక స్పృహ తీసుకు వచ్చి బడుగు, బలహీవర్గాల్లో రాజకీయ చైతన్యం తీసుకొచ్చేందుకు రాష్ట్ర వ్యాప్తంగా బాధ్యతతో పర్యటన సాగిస్తున్నామన్నారు. వెనుక



బడిన వర్గాలను నమ్మించి గత పదేళ్లుగా అధికా రంలోనున్న బీజేపీ వారిని నట్టేట ముంచి కార్పొ రేటర్లకు ఊడిగం చేస్తోందన్నారు. హిందూ మత శక్తులను పెంచి పోషిస్తూ కులాల మధ్య చిచ్చు పెడు పబ్బం గడుపుకుంటోందని విమర్శించారు. అంతేకాక ముస్లింల రిజర్వేషన్లు తొలగింపు రాజ్యాంగం మార్పు వంటి కుట్రలకు పాల్పడు తోందన్నారు. ప్రజాఆస్తులను, విద్యను ప్రవేట్ పరం చేస్తూ ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిం చిందన్నారు. ప్రస్తుతం ఉత్తర భారతదేశంలో బీజేపీ ప్రభావం తగ్గడంతో ఇప్పుడు దక్షిణ భారతదేశంపై దృష్టి సారించి కుయుక్తులతో అది కారం చేపట్టే కుట్రలకు బీజేపీ పాల్పడుతోంద న్నారు. 2014లో టీడీపీ చేసిన ఉచిత హామీల తో ప్రజలను మోసం చేసిన చరిత్ర చంద్రబాబు దేనన్నారు. గత టీడీపీ హాయంలో ప్రజల్ని నవం చనతో దగా చేసి నేడు అధికారం కోసం ప్రజా వ్యతిరేక బీజేపీతో జత కలిసి కూటమి పేరుతో చంద్రబాబు మరో మారు మోసం చేసే కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్నారని దుయ్య బట్టారు. పెత్తందారీలు, పేదల మధ్య ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారి టీలో కూటమి భ్రమలకు బలైతే బానిస బతుకు లు తప్పవని హెచ్చరించారు. 2019లో అధికాం ంలోకి వచ్చిన సీఎం జగన్మోహన్రెడ్డి ఇచ్చిన హామీలు 90 శాతం అమలు చేశారన్నారు. ప్రజ లకు అత్యంత అవసరమైన విద్యా, వైద్య రంగం లో విప్లవాత్మక మార్పులతో సామాజిక న్యాయం చేసింది. జగన్ ప్రభుత్వమేనన్నారు. రాష్ట్రంలో రూ.28లక్షలుగా ఎంబీబీఎస్ సీటు ఫీజు ఉంటే దానిని రూ.3లక్షలకు తగ్గించిన ఘతన సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. సర్కార్ బడులను కార్పొపరేట్ స్థాయిలో అభివృద్ధి చేసి, ఇంగ్లీషు పదువులతో పాటు పేదల పిల్లల విద్యకు మెరుగైన సౌకర్యాలు కల్పించారని తెలిపారు. కరోనా సమయంలో దేశంలోనే ఏ రాష్ట్రంలో చేయని విధంగా ప్రజలకు అండగా నిలిచి వారి ఆరోగ్య పరిరక్షించిన ఘనత సీఎం జగన్కే దక్కిం దన్నారు. సామాజిక న్యాయం చేసే ప్రభుత్వానికి అండగా నిలిచి మరింత అభివృద్ధి పథంలో పయనించాలన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ అధ్యయన కమిటీ జాతీయ మాజీ చైర్మన్ కృష్ణయ్య, సీనియర్ న్యాయవాది వందాడి వెంకటేశ్వర్లు, రాయచోటి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ శశిరేఖ, రాష్ట్ర హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు లక్ష్మీ వెంకటేష్, బీసీ నాయకులు బుస గాని లక్ష్మయ్య, నాగరాజు, సదాశివ, వెంకటేష్ యాదవ్, న్యాయవాది మాసమయ్య పాల్గొన్నారు.


ఇంటి వద్దనే ఓటు హక్కును వినియోగించుకుంటున్న వృద్ధుడు

## జిల్లాలో ప్రశాంతంగా హోమ్ ఓటింగ్

– జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు 85 సంవత్సరములు పైబడిన వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దనే ఓటు హక్కు కల్పించే ప్రక్రియ జిల్లాలో సోమవారం సజావుగా సాగిందని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 566 మంది హోం ఓటింగ్ దరఖాస్తు చేసుకోవడం జరిగింది. రామకుప్పం మండలం చెల్లి గాని పల్లి లో వికలాంగురాలు, నగరి అర్బన్ పరిధి లో వయోవృద్ధురాలకు, చిత్తూరు అర్బన్ పరిధిలో వయో వృద్ధుల దంపతులు ఇంటి వద్ద కు వెళ్లి రెవెన్యూ అధికారులు ఓటు సేకరించారు. జిల్లాలో ఈనెల 7 తేదీ వరకు ఈ ఓటింగ్ ప్రక్రియ జరుగుతుందని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్ తెలిపారు.

## నల్లమల అడవుల డాన్...

**(మొదటి పేజీ తరువాయి...)**

కోట్లాది రూపాయలు సంపాదించుకున్నాడు. ఆ డబ్బులతో ఒకపక్క ఎర్రచందనం మరోపక్క రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటూ ఉంటున్న నేపథ్యంలో 2019 లో వైసీపీ అధికారంలోకి రావడంతో ఆయన వ్యాపారాలు మూడు పూలు ఆరు కాయలుగా కొనసాగుతూ వచ్చింది... వస్తోంది... దీంతో చిత్తూరులో ఎర్రచందనం డాన్ గా గుర్తింపు పొందారు. అంతేకాకుండా ఎన్నో పర్యాయాలు జైలుకు వెళ్లిన నేపథ్యం. గత రెండు ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థులకు పార్టీ విజయానికి దోహదపడిన నేపథ్యంలో వైసిపి అధిష్టానం పెద్దలు క్రింది స్థాయి కేడర్ నుంచి ఆయనకు నిండు ఆశీస్సులు పొందారని చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో ప్రధానంగా ఐదు మంది బడ నేతల సహాయ సహకారాలతో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశీస్సులతో 2024 సార్వత్రిక ఎన్నికల్లో చిత్తూరు వైఎస్ఆర్సిపి పార్టీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగారు. ఆయన కు రాజకీయ నేపథ్యం ఎక్కడా లేదు. మొత్తం మీద ఆయనది అంతా అవినీతి సామ్రాజ్యం. ఇలాంటి వ్యక్తికి వైఎస్సార్సీపీ పార్టీ తరఫున చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి సీటు ఇవ్వడం ఏమిటని చిత్తూరు ప్రజలు ఓటర్ల నుంచి పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇతని 2024 ఎన్నికల్లో చిత్తూరు ఓటర్లు ప్రజలు ఛీ కొడతారా ...?లేకుంటే ఆదరిస్తారా ...?అనేది కొద్ది రోజుల్లో తేల నుంది.

## బీసీల అభ్యున్నతే వైకాపా అజెండా

**(మొదటి పేజీ తరువాయి...)**

న్యాయం జరిగిందని తెలిపారు. టిడిపి బీసీలను పట్టించుకోలేదని పేర్కొన్నారు. జరగబోవు ఎన్నికల్లో ఎంపిగా గురుమూర్తి, ఎమ్మెల్యేగా మేరిగ మురళీధర్ లను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు బోమిడి శ్రీనివాసులు, జెసిఎస్ నియోజక వర్గ కన్వీనర్ చేవూరి విజయమోహన్ రెడ్డి, నాయకులు నాశిన నాగులు, బాలిబోయిన రమేష్, మండ్ల సురేష్ బాబు, సురేష్ రెడ్డి, రాజేష్, కోదండరామయ్య, షంషీర్, సాయి, మగ్దూం మొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

**వార్డుల్లో విస్తృత ప్రచారం:** గూడూరు పట్టణంలోని 16, 17వ వార్డుల పరిధిలో ఉన్న కరణాల వీధి, బాలాజీ నగర్, మిట్టపాలెం తదితర ప్రాంతాల్లో వైకాపా ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. ఆయా ప్రాంతాల్లో దేవసేనమ్మకు అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లే ఓటర్లను కలిసి మే 13న జరిగే ఎన్నికల్లో వైకాపా అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ దేవసేనమ్మ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం ఒక్క జగన్మోహన్ రెడ్డికే సాధ్యమని తెలిపారు. ప్రతి ఓటరు రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకు వేసి గురుమూర్తి, మురళిని గెలిపించాలన్నారు. గడిచిన ఐదేళ్లలో సీఎం జగన్.. పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందజేశారని, ఆ పథకాలు అందాలంటే మళ్ళీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ఆమె వివరించారు. మరికొందరు నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సుకన్య గూడూరు శ్రీనివాసరెడ్డి, రూపేష్ రెడ్డి, పెంచల్ రెడ్డి, సాయి, సురేష్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, భరత్ రెడ్డి, కోదండరామయ్య, బుజ్జి, రమేష్ రెడ్డి, అనుప్ రెడ్డి, శ్రీధర్, గండవరం రామిరెడ్డి, శ్రీహరి రెడ్డి, శేషారెడ్డి, ధర్మా సాయి రెడ్డి, అజిజి ఖాన్, హాషిమ్, సందాని, రఫీ మరికొందరు పాల్గొన్నారు.

## పోల్ టాక్స్ తగ్గింపునకు కృషి

- ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు
- వినోదాన్ని ప్రజలకు చేరువ చేయడంలో కేబుల్ ఆపరేటర్లు కీలకం
- కేబుల్ ఆపరేటర్ల ఆత్మీయ సమావేశంలో

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** కేబుల్ ఆపరేటర్ల కష్టాన్ని దోచుకుంటున్న ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని, రానున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో కేబుల్ ఆపరేటర్లకు బాసటగా నిలుస్తూ పోల్ టాక్స్ తగ్గింపుకు కృషి చేస్తామని ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు హామీ ఇచ్చారు. కేబుల్ ఆపరేటర్ల అసోసియేషన్ మాజీ అధ్యక్షులు జలకం విజయకుమార్ ఆధ్వర్యంలో సోమవారం తిరుపతి కేబుల్ ఆపరేటర్ల ఆత్మీయ సమావేశం ప్రవేట్ హోటల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు హాజరై మాట్లాడుతూ వినోదాన్ని విజ్ఞానాన్ని ప్రజలకు చేరువ చేయడంలో కేబుల్ ఆపరేటర్లు పాత్ర కీలకమన్నారు. సమాచారం, వినోదం రెండిటిని అందించే టీవీ చానల్స్ ను ప్రజలందరికీ అందుబాటులో ఉంచుతామని తెలిపారు. రాష్ట్రంలో అరాచక పాలనను అడ్డుకట్టు వేస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్న టీవీ5, ఎబిఎన్ ను కేబుల్ టీవీ లో ప్రసారాలును నిలుపుదల చేశారని, ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే ఆంక్షలు ఎత్తివేస్తామని తెలిపారు. పోల్ ట్యాక్స్ కేబుల్ ఆపరేటర్లకు రద్దు చేస్తామని జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చి నెరవేర్చ లేదని విమర్శించారు.



ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ఆపరేటర్లకి ఎటువంటి ఇబ్బందులూ లేకుండా చూస్తాదని ఆయన తెలిపారు. అనంతరం గజమాలతో సత్కరించి రానున్న ఎన్నికల్లో కూటమికి అండగా నిలుస్తూ విజయానికి కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేబుల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు మబ్బు దేవనారాయణ రెడ్డి, సురేష్, టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, కోట వినుత, మాజీ ఎమ్మెల్యే మోహన్, అధ్యక్షులు ఒంగోలు వెంకటేష్, కార్యదర్శి కోలా హరి, ఆర్వీ రమణ, వూకా విజయ్ కుమార్, కందాటి సురేష్ రెడ్డి, పాటకం వెంకటేష్, జె డబ్బ్యా విజయ్ కుమార్, సింగంశెట్టి సుబ్బరామయ్య తిరుపతి కేబుల్ ఆపరేటర్లు, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా పోస్టల్ బ్యాలెట్

– జాయింట్ కలెక్టర్ చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం రిటన్నింగ్ అధికారి శ్రీనివాసులు

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఆదివారం నాడు 1931 మంది ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారని జాయింట్ కలెక్టర్ చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం రిటన్నింగ్ అధికారి పి.శ్రీనివాసులు పేర్కొన్నారు.సోమవారం జెసి సమావేశం హాల్ నందు 172 చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం కు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ పై మీడియా సమావేశంలో జాయింట్ కలెక్టర్ చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం రిటన్నింగ్ అధికారి పి.శ్రీనివాసులు మాట్లాడుతూ చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందికి రెండు రకాలుగా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఫారం 12 ఈ ద్వారా 2681 మంది పిఒలు, ఏపిఒలు,ఓపిఒలు, మైక్రో అబ్జర్వర్లు, ఎసెన్సల్ సర్వీస్ వారు ఫారం డి ద్వారా 623 మందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ను ఆదివారం నాడు 1931 మంది పి ఓ లు,ఏపిఒలు,ఓపిఒలు మైక్రో అబ్జర్వర్లు ఆర్టీసీ పోలీస్ సిబ్బంది,ఎసెన్సల్ సర్వీస్ వారు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం సి ఈ ఓ ఉత్తర్వులు మేరకు ఎన్నికల విధులలో పాల్గొనే ప్రభుత్వ ఉద్యోగులు మే 1 నాటికి ఫారం 12 ఈ ద్వారా దరఖాస్తులు చేసుకున్న వారందరికీ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు. చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ


సమావేశంలో తెలియజేస్తున్న జాయింట్ కలెక్టర్, చిత్తూరు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులు

సంబంధించి స్థానిక పివికేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫెసిలిటేషన్ సెంటర్ నందు ఆరు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవచ్చు అని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసుకున్న ను కొందరికి కొన్ని కారణాల చేత తిరస్కరించబడ్డాయని,అలాంటి వారు కూడా ఓటర్ ఐ డి కార్డు చూపించి ఈరోజు రేపు పేసిలిటేషన్ సెంటర్ నందు ఫారం 12 ఈ తో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవచ్చునని తెలిపారు. చిత్తూరు జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఇతర జిల్లాల్లో ఓటు కలిగి ఉంటే ఫారం 12 డి ని అందజేసిన వారికి పోస్టల్ బ్యాలెట్ ను సంబంధిత జిల్లాల నుండి చిత్తూరు జిల్లా తెప్పించారని తెలిపారు.

## ప్రత్యేక అలంకరణలో శ్రీ కొండ మల్లేశ్వర స్వామి

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మాంబేడు పంచాయతీ డిఆర్ అండ్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండమల్లేశ్వర స్వామిని సోమవారం ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. స్వామివారికి పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అభిషేక పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. కార్యనిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పంచముఖ ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శివనామ కీర్తనలతో భక్తులను అలరింపజేశారు.


స్వామివారికి అభిషేక పూజలు చేస్తున్న భక్తులు

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116